# సొద

రాజామణి పచ్చారుబుచ్చుతున్నది. రాత్రికి అత్తమామలకి ఫలహారని మినపరొట్టెలు మెత్తనివి యిద్దారికీ చెరోరెండూ అరటివండు మజ్జిగా యివ్వాలి.

దొడ్డివాకిలి గడియవేసిలేదు. పనిమనిషి అటుగావెళ్తుంది తలుపుదగ్గరగా వేసి వెళ్తుంది. రోజారమణి దొడ్డివాకిలి నెట్టుకుని వచ్చింది,

కరివేపాకు కావాలోయ్ రాజా! మాదొడ్లో చెట్టుకినీళ్లు చాలక యెండు ఆకులూ, పురుగుపట్టినావీ అని నిలబడింది.

కోసుకో రోజా! నేనులేవలేను కనవడటంలేదూ. అన్నది రాజామణి. పిండిమెదిగింది పప్పు జీలకర్రావేయటమూ అయిపోయింది పాత్రం పైకి నెట్టిపిండి స్టీలుగిన్నెలోకితోడుతున్నది పొద్దున పదిగంటలు,

కనవడుతూనే వున్నది. గ్రెండరు కొన్నాడుగా మీ ఆయనా చెట్టువేపు వెళ్లింది రోజారమణి.

కరెంట్ పోయింది.

కరెంట్ వచ్చినప్పుడు రుబ్బిచ్చుగా,

యెప్పుడొస్తుందో! రుబ్బిన పిండినిలవవుంటే రొట్టెలు మెత్తగా వస్తాయి, తినేవారికి పళ్లులేవు చేయికడుక్కుని రోలూ పాత్రం కడిగేస్తున్నది రాజు చేసిచేసీ విసుగేస్తున్నదోయీ, రోటిన్‌తో తలనెప్పి కాలువడిపోయిన అత్తగారేమో దేకుతూ యిల్లంతా తిరుగుతుంది. బాత్‌రూమ్‌లోకి అలాగే దేకుతు పోతుంది యిల్లంతా తిరిగే వీలున్న చక్రాలబండి పొట్టిది. నేల

మీద యాజీగా వో యేది చేయించి యిచ్చారు రెండో బావగారు గడవలన్నీ కోయించి, బండీ వో యేందుకు వీలుగా నేలంతా సాపుచేయించినా బండీవాడుకోక డేకుతూనేవుంటుంది, మమా గారు పరేసరి కూచున్న చోటునించి లేవలేరు యనభై యేళ్లు కుండంత బరువు వచ్చినవాళ్లందర్నీ కూచో బెట్టి, రాజకీయాలు చర్చిస్తారు. అని గిన్నె అందుకుని లేచింది.

మామగారి వర్ణనవిని రోజారమణి నవ్వింది,

చాలురాజూ పోతున్నాను మధ్యాహ్నం అందరూ కునుకు తీసేవేళ నువ్వు మాయింటికిరా మనిద్దరం పక్కింటి శారద యింటికి వెళ్ళదానికి కీయిద్దాం అది గ్రామపోను ప్లేటులాగా, కాసెట్టీ తిరుగుతున్నట్టు సోది చెప్తూబాగా నవ్విస్తుంది, కొంత రిలీఫ్‌వస్తుంది. సోది విందాం తప్పకరా. వస్తావుగదూ. అని చెయ్యి వూపుతూ కరివేపాకు వాసచూసి, యెంతమంచివాసన అంటూవెళ్ళి దొడ్డితలుపు తీసిమూసివెళ్ళింది రోజా.

మధ్యలో గొంది, యెదురుగావాళ్లిల్లు.

శారూ! ఇప్పుడు రుబ్బుతున్నావేం? దేనికాపింది? రాతి మీదకూచుంటూ అడిగింది రాజామణి,

ఆరాతి మీదనువ్వుకూచో వోయ్ రోజా! అన్నది రోజా రమణి కూచున్నది.

శారద ఆయిద్దర్నీ చూసినవ్వింది. మీరిద్దరూ యెందు కొచ్చారో చెప్పనా? రొటీన్ చేసీ చేసీ బోర్‌కొట్టి వచ్చారు, నాకు కీయిస్తే అదేపనిగావాగుతానని, నాన్‌స్టాప్ వాగుడు విందమని వచ్చారు గబగబారుబ్బుతున్నది.

నీకు కర్ణపిశాచి వున్నది, షూ్యర్ థింగ్. అన్నాది రాజా మణి ఓకేజీమినపప్పు నానబోశావా యేఁయింకా చాలాపప్పు దబరా గిన్నెలో వున్నదే గిన్నెలోకి చూస్తూ అన్నది.

పురాణం విప్పేదా సొదవెళ్ళబోసేదా ఇదా నాలుగోవాయ పొద్దుపొడవగానే మొదలెట్టానోయీ మా అమ్మవచ్చింది వడియాల యజ్ఞంతల పెట్టింది యాగశాల సిద్ధం చేసింది, ఆవిడ తల పెట్టిన ప్రాజెక్టుకు నేను సంభారాలు సమకూర్చాలి ఆవిడ ఋత్విక్ అయితే నేను యాజి అన్నమాట బాగా పురమాయిస్తుంది, మొదటి వాయ చామదుంపవడియాలు: ఒకమంచం మీ తడి చీరామంద పాటిది వేసి పెట్టేసిఁధి రెండోవాయ కంద వడియాలు మూడోది బూడిదగుమ్మడి క్రితంరోజే చెక్కుగింజలూ తీసేసి సన్నముక్కలు తరిగివుప్పురాచి గుడ్డలోచుట్టి తిరగటి డాయి దాని మీదవుంచితే నీరంతా పోతుంది తెల్లారేప్పటికి ఆముక్కలు కలిపి పచ్చిమిరప వుప్పునూరి కలిపెట్టేసింది ఇది నాలుగోది మిరప్పళ్లు వుప్పునూరికలిపి పెట్టేస్తుంది, అన్నం తినటానికి'యింటర్వెల్, యెండలు పండు వెన్నెలలాగా కాసేప్పుడే ముగించేయాలిట యివన్నీ. ఇంకాబియ్యపిండి వడియాలు అప్పడాలూ, మినప అప్పడాలు, పెసర అప్పడాలు, యెర్రఅప్పడాలూ పెట్టాలి.

చాలాప్రణాళికలూ రాసి వుంచుతుంది, ప్లానింగ్ కమిషన్లో సభ్యురాలు పంచవర్షప్రణాళికలు వ్రాసి యివ్వగలదు మేము కూరలు కొనము దొడ్లోనే కాయిస్తాము దొండ, బీర, బెండ, వంగ, పచ్చిమిరప అలాచెపుతూ అభినయిస్తే చెలికత్తెలు నవ్వారు.

అభినయానికి అర్థం ,కొన్ని అమ్మతాము అని నోటితో చెప్పరాదు. సెల్ఫ్ యెంప్లాయ్ మెంట్ స్కీమ్ అది.

నీనెగెటివ్ హీరోయేమంటాడు? రాజామణి అడిగింది.

అంటే నీకు పొదకావాలన్న మాట రాజా! శారూవవ్వింది.

అలాయెంతసేపు రుబ్బాలి, రోజారమణి అడిగింది.

వుండలాగా తడిబట్టమీద పెడితా పాకదు, వుండలాగే వుండాలి, రోలూ రాయీతాకితే దబ్ టబ్ మనివినిపించక రాయీ రాయీ తాకినట్టు చప్పుడొస్తుంది. పెండేమోబోలుగాకనిపిస్తుంది

మరి మిరవళ్లూ?

ఇందులోవేయరు మెదగవు. పిండెనెడుతుంటే మిరవ మంట పెట్టిస్తుంది వేరేనూరి కలపాలి. అవికలిపినా వడియాలు నిలబడాలి పీటమీదా బల్లమీదా నూనెరాచిపెట్టినా పాకరాదు. అప్పుడే యెండాక పూడి వచ్చేస్తాయి. ఇంద అన్నీ కలిపాను. రుచిచూడవడి యిద్దరూ మేమీపూరుబిండిని, యీపాటే అన్నంలో కూరలాగా తినేస్తాము,

వాళ్లిద్దరూ అరచేతులు జూపారు పెట్టింది తిన్నారు.

చాలారుచిగా వున్నాదిశారూ పూరుబిండి,

కొంతమంది కారం జీలకర్ర కలుపు కుంటారు మీకిద్దరికి కొంచెం కొంచెం గిన్నెల్లో వుంచి యిస్తా అని రోలూరాయీ కదగసాగింది శారూ?

యేమిటో రాజా? అడిగావూ? నెగెటివ్ హీరోయే మంటాడనా? యిదే బెస్ట్ మెథడ్ యిదేప్యూర్ లే అని చెప్పుతాడు మా

అమ్మ వీక్‌నెస్ నెగెటికి హీరోకి తెలుసు, అని మళ్లా కూచిపూడి కళాకారిణిలాగా అభినయింపట్టింది శృంగారరసం చూపింది దానికర్థం డబ్బు అందిస్తూ యెవరితోనూ చెప్పద్దు అంటాడు అని యేమనితిడుతుందీ యెందుకుతిడుతుంది మీఅమ్మకంట్రోల్ చేసే వారులేరని స్వేచ్ఛగా వూరికి వుడాయిస్తుంది. లేడికి లేచిందే ప్రయాణమని చెప్పనుగూడా చెప్పదు వెళ్లేప్పుడు,

మేముగూడా కాసిని వడియాలు పెట్టి పోతాశాశూ మీ అమ్మ భోజనం కానిస్తూ యెవరివో కబుర్లు వింటున్నది అని మంచంవాల్చి, కడిబట్ట వరిచిందిరోజా.

యేమనితిడుతుందా? పివగలరూ వదండి పెట్టద్దాం అని రోలుకడిగేసింది శారద.

పోవద్దంటే పో యి నా వే మే సిగ్గులేనిదానా? ఛష్టా! అప్రాచ్యురాలా! వంచకునితో పోవద్దనిచెప్పి యింట్లో పెట్టి తాళంవేసి వెళ్తేగోడదూకి వచ్చిన వాడికోసం తలుపు గడియా తీస్తివి. దొంగయెదుపూ, దొంగవప్పూ గుర్తించలేవూ! కాళ్లా వేళ్లాపడితేమాత్రం లొంగుతావా? పబ్లిగ్గా వనికానించి దగ్గరుండి లేదని? అన్నంలో విషంగలిపి వండామనలే? నీటిపాప అనిపేరు బడ్డావు నేను అంటి పెట్టుకుని వున్నాగనక పతిపోయింది. లేక పోతే వెలయాలని చెప్పే వాడే, నీనోరు పడిందా? నిలేసి అడగ లేవూ? వాయిలేనిదానా। అందుకే లొంగదీయగలిగాడు కుక్క లాగా నాతురుచుట్టూ తిరిగి. అని వప్పసాగింది శారద. ముగుమా వడియాలు పెడుతున్నారు.

నువ్వు ఒక్కమాటా యెదఃరుతిరిగి నవుటోయీ యెంతలైతే మాత్రం అన్నది రాజామణి.

అయ్యో! రాజూ! తెగించి ఆ సొంపూ చూశాను.

వస్తుతారీకుసేగా చేతబెట్టింది చూసుకుంటూ "సింహము" అంటివి అంతలోనే కుక్కయెట్లా అయినాడూ? అంటున్నా చీపిరితెచ్చి తిరగేసిమడమతో బాదసాగింది ఇంట్లోంచి పోయి దొడ్డంతా పరుగెత్తాము నాకేకలకి యిరుగుపొరుగూ పిట్టగోడల మీదనించి మెడలు రిక్కించిచూసి, గోడదూకి వచ్చి నన్ను కాపాడి మాఅమ్మ చేతులో చీపిరిలాక్కుని విసిరేసి,

ఇదేంరోగం నీకు భగీరధమ్మా! బంగారమంటి బిడ్డను వహాయంగా వున్నదాన్ని చీపిరితో కొడుతున్నావే జమీలదార్ల యింటో పుట్టాల్సిన బిడ్డ ముంతంత కొప్పు, ముక్కుమూరెడు, సిగబారెడూ సొగసైననడక, యింటెడు పనీ చేసి పెడ్తుంటే, అలివెండుగిన్నెలాతోమి పెడ్తుంటే, మోపెడు గుడ్డలూవుతికి పెడ్తుంటే నీళ్లు మోసితెచ్చి పోస్తుంటే అంతావాడుకుంటూ చేయి చేసుకుంటావా? కళ్లులేవూ బిడ్డకు నెలలునిండటంరా? కొడుకుల్ని తిట్టవేం కోడళ్లని తిట్టవేం ధైర్యంలేదా యెదురు తిరుగుతారనా. నీచేతులుపడిపోనూ అనియింట్లోకి తెచ్చారు. మాఅమ్మ లోలోన వుప్పొంగినా, ముఖకవళికలు మార్చి, పెద్దగా శోకాలు పెడఃతూ నేలమీద పొర్లింది. కల్లబొల్లి యేడుపులేడుస్తూ కథలల్లింది.

నాఖర్మ! కష్టదశ. నాదశబాగాలేదు. కొడుకులందిరాలేదు ప్రయోజకులుకాలేదు. అందుకుని వూళ్లోవాళ్లకలుసైనాను

మొగుడు చచ్చినవాడువున్నాళ్లూ నాచేత పిల్లల్ని కనిపించాడుగాని, వాళ్ళను పెంచటాని అస్తిగాని డబ్బుగాని మిగల్చకుండానే పోయాడు దేవుడూ నాకన్యాయం చేశాడని దేవునీ తిట్టింది. అల్లునిదగుల్బాజీ తనం వినిపిస్తుండగా, యిదినాటకమని. అంతాయిళ్లకెళ్లిపోయారు, మాఅమ్మలేచి తొంగిచూసి, యెవరూలేరని చూసి తలుపుగడియ పెట్టింది నన్నులాక్కెళ్లి కూచోబెట్టి వళ్లెంముందుంచి అన్నీ వడ్డించి మంచినీళ్లుంచి. పక్కనకూచుని జనరల్‌నాలెడ్జి నేర్చుకోమన్నది.

అందరెదుటా సంతోషంగా వుంటావేమే తెలితక్కువ సన్యాసీ! కులం నిలుపుకునే నాటకమాడలేవూ? తప్పువాడిమీదికి నెట్టవేమే బుద్ధిలేనిదానా, నరికిపోగులుపెట్టేను నిన్ను అని నెయ్యివేసింది. అంతాతినేదాకా తిడుతూనేవున్నాది అదో స్టైల్ అని ఆకుదొన్నెల్లో పూరుబిండినిపింది శారద. తీసి కెళ్ళండిద్దరూ వాలువడియాలు పెట్టటం మాఅమ్మ మిగిలిన పిండి పెడుతుందిలే, అన్నది.

మాక్కూడా చాలా తెలిసింది శారూ. థాంక్స్ అని దొన్నె లందుకుని వెళ్ళిపోయారు రాజామణీ రోజారాణీ.

-)•(-